


**లోక్‌సభ ఎన్నికలకు 18నుంచి నామినేషన్ల స్వీకరణ**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 17 ఏప్రిల్, 2024 | పేజీలు : 4


## నామినేషన్ల స్వీకరణకు...
# జాగ్రత్తగా విధులు నిర్వహించాలి

**కలెక్టర్ దాసరి హరిచందన**

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** లోక సభ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు నియమించిన సిబ్బంది అందరూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన లోకసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాంబర్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు నియమించిన అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించే ప్రక్రియలను ఒక్కో సిబ్బంది తో వారు చేయవలసిన విధులపై జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు సమర్పించే బ్యాంకు ఖాతా ,ఫోటోగ్రాఫ్, ప్రతిపాదకులు తదితర అంశాలకు సంబంధించి సూచనలు చేశారు. నామినేషన్లకు సంబంధించి సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని , నామినేషన్ల కోసం ప్రత్యేకించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని,



ప్రతిరోజు ఎన్నికల సంఘానికి పంపించే నివేదికలు జాగ్రత్తగా పరిశీలించి పంపించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లోకసభ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్, ఎన్నికల అనుమతులను ఇచ్చే సువిధ విభాగం, ఎన్నికలకు ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ విభాగాలను తనిఖీ చేసి ఆయా టీముల పని తీరును పరిశీలించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు

## రైస్ మిల్లులపై అధికారుల ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/సూర్యాపేట :** సిఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) ప్రభుత్వానికి అప్పగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రైస్ మిల్లులపై మంగళవారం అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆదేశాలతో అదనపు కలెక్టర్ (లోకల్‌బాడీ) సిహెచ్ ప్రియాంక ఆధ్వర్యంలో జిల్లాలోని సివిల్ సప్లై, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, విద్యుత్ శాఖల అధికారులు నాలుగు బృందాలుగా ఏర్పడి కోదాడ, చివ్వెంల, తిరుమలగిరి, గరిడేపల్లి మండలాల్లోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మిల్లర్ల స్టాక్ పాయింట్స్, స్టాక్ రిజిస్టార్లు, ప్రభుత్వానికి ఏ సిజన్‌లో ఎంతో సిఎంఆర్ పెట్టాల్సి ఉన్న బకాయి వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించారు. దీనిపై అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంకను వివరణ కోరగా తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయని, పూర్తి సమాచారం వచ్చేందుకు మరికొంత సమయం పడుతుందని తెలిపారు. ఏ ఏ మిల్లుల యజమానులు ప్రభుత్వ ధాన్యాన్ని పక్కతొవ పట్టించారో అనే అంశంపై సమగ్ర విచారణ కొనసాగిస్తున్నామని చెప్పారు.

# పిల్లలను అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు



**ఎస్‌పి రాహుల్ హెగ్డే**

**ప్రజాపక్షం/సూర్యాపేట :** చిన్న పిల్లలను అమ్మిన, అమ్మడానికి ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునగాల మండలం మొద్దులచెరువు స్టేజీ సమీపంలో ఒక ఆడ పాపని విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలం నాయకుని తండాకు చెందిన మేరావత్ పూల్‌సింగ్ కుమార్తె రాజేశ్వరికి మొదటి సంతానం ఆడపిల్ల కాగా ఇటీవల 20 రోజుల క్రితం రెండవ సంతానం కూడా ఆడపిల్ల పుట్టడటంతో తండ్రి పూల్‌సింగ్ తన కుమార్తె రాజేశ్వరికి ఆర్థిక ఇబ్బందులు వస్తాయని భావించి చిన్న పాపను పిల్లలు లేని వారికి విక్రయించేందుకు పూనుకున్నాడు. తన కుమార్తెకు తెలియకుండా పాపను విక్రయించేందుకు తన మేనకోడలైన మేరావత్ దుర్గాను సంప్రదించగా గతంలో హాస్పిటల్‌లో స్వీపర్‌గా పని చేసే క్రమంలో పరియచమైన షేక్ సైదమ్మ అలియాస్ సాయిబీ ద్వారా మూడావత్ రాజా నాయక్‌ను పిల్లల్ని దత్తత తీసుకునే వారి కోసం ప్రయత్నించారు. దీంతో రాజా నాయక్ తనకు పరిచయం ఉన్న శివనేని నాగమణిలు కలిసి పాపను విక్రయించేందుకు విజయవాడకు చెందిన గరికముక్కు విజయలక్ష్మి , వాడపల్లి అశోక్ లతో రూ. 3లక్షలకు విక్రయించే విధంగా ఒప్పందం చేసుకున్నారు. ఒప్పందంలో భాగంగా పాపను ఒకసారి చూపించాలని కోరడంతో మునగాల మండల పరిధిలోని మొద్దులచెరువు స్టేజీ వద్దకు తీసకవచ్చారు. రాజేశ్వరి నుండి చిన్న పాపను వారికి అప్పగించే ప్రయత్నం చేయగా ఆమె ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించడంతో వారి మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకోగా అక్కడి నుండి పారిపోయేందుకు ప్రయత్నించగా పోలీలుసు పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగ్గై పై నేరాన్ని ఒప్పుకున్నట్లు ఎస్‌పి రాహుల్ హెగ్డే తెలిపారు. ఈ కేసులో నలుగురు నిందితులను అదుపు తీసుకోని రిమాండ్ చేసి కోర్టుకు హాజరు పరచగా మరో నలుగురు ఫరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి నుండి ఆరు సెల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు. గతంలో పిల్లలను విక్రయించడంలో రాజు నాయక్, విజయలక్ష్మి , సింధులపై కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ అంజిరెడ్డి, సిసిఎస్ ఎస్ఐ సాయి ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## ఫుడ్ పాయిజన్‌తో చికిత్స పొందుతూ...
# సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థి మృతి

**ప్రజాపక్షం /భువనగిరి :** కలుషిత ఆహారం తిని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రశాంత్ మృతి చెందిన ఘటన భువనగిరి మున్సిపల్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం చోటుచేసుకుంది. వివ రాల్లోకి వెళ్లితే& సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో ఉన్న హాస్టల్ లో ఆహారాన్ని అందిస్తుంటారు. ఈ నేపథ్యంలోనే గత ఐదు రోజుల క్రితం గురువారం హాస్టల్ లో విద్యార్థులకు మధ్యాహ్న ఆహారాన్ని అందించారు. ఆ ఆహారాన్ని తిన్న చాలా మంది విద్యార్థులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని భువనగిరి ప్రభుత్వ ఆ సుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వారిని హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వీరిలో ప్రశాంత్ ఆరోగ్య పరిస్తితి విషమంగా ఉండటంతో రేయిన్బో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్ నిర్లక్షం వల్లే ప్రశాంత్ మృతి చెందారని ప్రిన్సిపాల్ , హాస్టల్ వార్డెన్ లపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ చేశారు. సమాచారం అందుకున్న భువనగిరి పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా నిరుపేద కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులే గురుకుల పాఠశాలలో విద్యాబోధన కోసం వస్తే హాస్టల్ నిర్వాహకులు అవలం



బించిన నిర్లక్ష్య ధోరణీతో కలుషిత ఆహార పదార్థాలు తిని ప్రశాంత్ లాంటి విద్యార్థులు చనిపోవాల్సిన దుస్థితి నెలకొన్నగా సంబంధిత అధికారులు పట్టించుకోకుండా నిద్రమత్తులో జోగుతున్నారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. ప్రశాంత్ కుటుంబానికి ప్రభుత్వం 10లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని పలువురు డిమాండ చేస్తున్నారు. ప్రస్తుతం మృత దేహం హైదరాబాదులోని రెయిన్ బో ఆసుపత్రిలో ఉన్నట్లు ప్రశాంత్ కుటుంబ సభ్యులు తేలిపారు. మంచి విద్యాను నేర్చుకొని తనకు అండగా నిలుస్తాడని, ఆశతో ఉన్నత చదువుల నిమిత్తం గురుకుల పాఠశాలకు పంపిస్తే హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో తమ కొడుకుని కోల్పోల్సి దుస్థితి నెలకొన్నదని ప్రశాంత్ తలిదండ్రులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు.

## దుర్గామాత నూతన విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానం

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ఏప్రిల్ 24వ తేదీన దుర్గామాత నూతన విగ్రహ ప్రతిష్ట ఉన్నందున ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐల య్యకు శుభ పత్రిక ఆహ్వానం మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సుదగాని సత్య రాజయ్య, బుగ్గ నవీన్, మాజీ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, విద్యా కమిటీ చైర్మన్ సిరిగిరి సారయ్య, మాజీ పాల సెంటర్ చైర్మన్ సైదాపురం సురేష్, మాజీ సర్పంచ్ సీత శ్రీహరి తదిత రులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రొఫెసర్ కోదండ రాముని హైదరాబాదులోని నివా సంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మా నించి షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి భవాని రెడ్డి తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి 20వేలు ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని చిన్న పడిశాల గ్రామానికి చెందిన పూజారి యాదయ్య గౌడ్(58) ఇటీవల తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశత్తు జారీ కింద పడి మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ ఎంపీ భాజపా పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ సహకా రంతో గౌడ కులస్తులు, భాజపా నాయకులు కలిసి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల స్తులు, భాజపా నాయకులు పూజారి బిక్షం గౌడ్, అంబటి పెద్ద యాదయ్య గౌడ్, ముస్కు మధుకర్ రెడ్డి, ననబోతు నరేష్, ఓర్సు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం డిండి మండలంలోని గోనబోయినపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ వేలాద్రి కోదండ సీతారామ లక్ష్మణ సహిత పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ పూజ కార్యక్రమంలో బాలునాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వేద పండితులు, ఆలయ కమిటి సభ్యులు బాలునా యక్‌ను ఆశీర్వదించి శాలువాతో సన్మానించారు. ఆలయంలో మిగిలిన నిర్మాణ పనులను పూర్తి చేయాడానికి సహకారం అందించనున్నట్లు ఎంఎల్ఏ తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు హరికృష్ణ, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌యాదవ్, పాపయ్య, మల్లయ్య, శ్రీనివాసులు, బాలకృష్ణ, శ్రీశైలం, అనిల్, శుభాష్ తది తరులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సి ఎన్నికలకు యంత్రాంగాలు సిద్ధంగా ఉండాలి




**ప్రజాపక్షం /నల్లగొండ :** వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్ట భద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు సంబంధిత జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల యంత్రాంగాలు సిద్ధంగా ఉండాలని నల్లగొండ జిల్లా కలెక్టర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన కోరారు. మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆమె వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల నియో జకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలతో సంబంధం ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకుగాను ఆయా జిల్లాల నుండి అవసరమైన సిబ్బంది వివరాలను, అందుబాటులో ఉన్న బ్యాలెట్ బాక్స్ ల వివరాలను తక్షణమే సమర్పించాలని కోరారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల రూట్ మ్యాప్, ఇంటర్మీడియటరి డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ కేంద్రాల వివరా లను సైతం సమర్పించాలని కోరారు. జిల్లాస్థాయి అధికారు లను, ప్రత్యేకించి పార్లమెంటు ఎన్నికలలో నోడల్ అధికారు లుగా వ్యవహరించిన వారినే ఎమ్మెల్సీ ఎన్నికలకు సైతం నోడల్ అధికారులుగా నియమించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల రూట్లు, రూట్ మ్యాప్ లు తయారు చేయాలని, అవసరమైన పోలింగ్ సామాగ్రి, వాహనాలు వంటి వాటి విషయంలో సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని, బడ్జెట్ వివరాలను సైతం ముందే పంపించాలని కోరారు .నిర్దేశించిన సమయంలోగా అభ్యంతరాలు అన్నింటిని పరిష్కరించాలని చెప్పారు. పట్టబదులు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఆమె తెలియజేస్తూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్ని కల నిర్వహణకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ జిల్లాల నుండి జిల్లా కలెక్టర్లు, నల్లగొండ రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించినా, వ్యాపారం చేసినా కఠిన చర్యలు తప్పవని సివిల్ సప్లయ్ డీటీ జావిద్ హెచ్చరించారు. మంగళవారం మండ లంలోని లావూడితండాలో రేషన్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసి బియ్యం నిల్వలను పరిశీలించారు. ఉండాల్సిన బియ్యంకు అదనంగా 12.01 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో డీలర్ చిలువేరు వినోద్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం షాప్‌లో ఉన్న నిల్వలను పక్కనే ఉన్న చిల్లాపురం రేషన్ డీలర్‌కు అప్పజెప్పి నట్లు తెలిపారు. కాగా మండలంలోని లావూడితండాలో లావూరి శంకర్ అక్రమంగా బియ్యం నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు సివిల్ సప్లయ్ ఆర్ఐ సురేందర్‌సింగ్ సోమవారం దాడి చేసి 30క్వింటాళ్ల బియ్యాన్ని స్వాదీనం చేసుకున్నారు. అందులో భాగంగా అక్రమంగా బియ్యం నిల్వ ఉంచిన దానిలో రేషన్ డీలర్ పాత్ర ఉందనే అనుమానంతో రేషస్ షాపులో బియ్యం నిల్వలను తనిఖీ చేసినట్లు తెలిపారు. రేషన్ డీలర్లు రేషన్ బియ్యం సక్రమంగా తరలించినా, వ్యాపారం చేసినా, వినియోగదారుల నుంచి బియ్యాన్ని కొను గోలు చేసి నిల్వ ఉంచినా, కార్డు వినియోగదారులు రేషన్ బియ్యాన్ని అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ రేషన్ కార్డును రద్దు చేస్తామన్నారు. ఆయన వెంట సురేందర్‌సింగ్ ఉన్నారు.

## మిల్లుల యజమానులు, వ్యాపారుల మోసాల నుండి రైతులను కాపాడాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచం పల్లి మండల రైస్ మిల్లుల యజమానులు వ్యాపారులు ధాన్యం కొనుగోళ్ల మోసాల నుండి రైతులను కాపాడాలని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు జరుగుతున్న అన్యాయాలను నిరసిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాల యంలో హనుమంతు కొండిబాకు ఆయన కొందరు నాయకు లతో కలిసి మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేయ నప్పుడు తూకం కాంటాలు కూడా ఎక్కువ ధాన్యం తూకం అగునట్లు కాంటాలను సెట్ చేసుకొని రైతులను మోసం చేస్తు, తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేయునప్పుడు తూకంలో కి.40.600 గ్రాములకు బదులుగా కి.41కు పైగా ధాన్యం తూకం వేసి రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని మంచి ధాన్యాన్ని కూడా తాలు ధాన్యం అని చెప్పి రైతులను మోసం చేస్తూ, రైతులకు నష్టం కలిగిస్తున్నాన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కొనుగోలు కేంద్రాలను పరిశీ లించి పూర్తి విచారణ చేసి, అధికారుల ద్వారా నిరంతరం పర్యవేణ చేయిస్తూ, రైతులు మోసపోకుండా నష్టపోకుండా తగు చర్యలు తీసుకొని, రైసు మిల్లుల యజమానులు వ్యాపా రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కార్యదర్శి తోట శ్రీనివా సులు, గ్రామ శాఖ అధ్యక్షులు నాగభూషణం, ప్రధాన కార్య దర్శి పేరుమాండ్ల దానయ్య, ఉపాధ్యక్షులు కాగు అంజయ, లింగాల మల్లేష్, బిందెల ఆనంద్, ఆకుల అంజయ్య, తోట బాబు, త్యాగల కృష్ణయ్య, బండిగారి సదానందం, పన్నీరు అంజయ్య, మెట్టు రామ్ రెడ్డి, తోట భరత్, బంధారపు చిన్న నరసింహ, కొడిసెల నరసింహ్మలు పాల్గొన్నారు.

# ఆయకట్టు రైతులను మోసం చేసే కుట్రలను తిప్పికొడతాం



**ప్రజాపక్షం/డిండి :** నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య లేకపోయినప్పటికి గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సమస్య లేకపోయిన్నప్పటికి డిండి ప్రాజెక్టు నీటిని చందం పేట, నేరేడుగొమ్ము మండలాలకు తరలించడం డిండి ప్రాజెక్టు ఆయకట్టు రైతులను మోసం చేయడమేనని తక్షణమే నీటి విడుదలను నిలుపుదల చేయాలని మంగళవారం ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ఇరిగేషన్ కార్యాలయం ఎదటు ధర్నా నిర్వహించారు. ప్రజాభిప్రాయం, రైతుల అభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా అధికారులు నీటిని విడుదల చేయడం సరైంది కాదని తక్షణమే నీటిని నిలుపుదల చేయా లని ధర్నా అనంతరం డిఈ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజే శారు. ఎసంగి పంటకు ఆయకట్టు లో ఉన్న నీటిని విడుదల చేయకపోవడంతో ప్రాజెక్టులో ఉన్న నీటిని దిగువకు విడుదల చేయడంతో రెండు పంటలను ఆయకట్టు రైతులు కోల్పో వ్వాల్సి వస్తుందని రైతుల పక్షాన ఆలోచించి తక్షణమే నీటిని నిలుపుద ల చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయ కట్టు రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టిఎస్ ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ఐఎన్‌టిఎస్‌ఓ ఒలంపియాడ్ ఫలితాలలో శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు తెలి పారు.మంగళవారం పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఐఎన్‌టిఎస్‌వో ఒలం పియాడ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థు లకు బహుమతులు,మెడల్స్, మెరిట్ సర్టిఫికె ట్లను అందచేశారు.8వ తరగతి విద్యార్థి కస్తూరి నాగజయంత్ లెనోవా ల్యాప్‌టా ప్‌ను గెలుపొందగా, 7వ తరగతికి చెందిన హర్షిత లక్ష్మి లెనోవా ల్యాప్‌టాప్‌ను సాధిం చారు. 3వ తరగతికి చెందిన మానస్ అర వింద్, ఏడవ తరగతికి చెందిన శ్రీజ స్మార్ట్ వాచ్‌లను, 8వ తరగతికి చెందిన సత్య శ్రీ లంచ్‌బాక్స్ సెట్‌ను గెలుచుకున్నారు. ఐదు గురు విద్యార్థులు లంచ్ బాక్సులు, ఏడు గురు కాంబాక్షులను, 23 మంది హోలోగ్రా ఫిక్ పౌచులను సాధించారు. 31 మంది జామెట్రీ బాక్సులు, 47 మంది గోల్డ్ మెడల్స్ సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థు లకు చిన్న తరగతుల నుండే పోటీ పరీక్షల్లో పాల్గొనే విధంగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నా మని తెలిపారు. కార్యక్రమంలో డీన్ ప్రేమ్ సాగర్, ఇంచార్జిలు శ్రీనివాసరెడ్డి,నాగకన్య, నాగమల్లేశ్వరీ,నగేష్,రామకృష్ణారెడ్డి,రవీంద ర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు,గోవర్ధన్ పాల్గొన్నారు.

## అన్ని కళారూపాలను ప్రోత్సహించాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ప్రభుత్వం అన్ని కళారూపాలను ప్రోత్సహించాలని ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ, రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణగౌడ్ అన్నారు. మంగళవారం తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా జరిగిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ కళా కారులందరూ నాటక రంగ అభివృద్ధికి పునరంకితం కావాలన్నారు. ప్రజలను చైత న్యపర్చడంలో వారికి మానసిక, ఆహ్లాదకర ఆనందాన్ని అందించడంలో కళారూపాలు తోడ్పడుతాయ న్నారు.నాటకరంగ కళా సంస్థలకు నిధులు అందించి వాటిని బ్రతి కించాలన్నారు.కళాకారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కళా కారులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/డిండి :** డిండి మండల తహశీ ల్దార్ కార్యాలయంలో మంగళవారం మండ లానికి చెందిన 71 మంది కళ్యాణ లక్ష్మీ లబ్దిదారులకు తహశీల్దార్ తిరుపతయ్య చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సినియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్ఐ శ్యామ్ నాయక్ సిబ్బంది లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి ;** ప్రభుత్వ మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం ఉదయం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం. రామ్మూర్తి తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్ సీజ్ చేసి యజమానులపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి ;** శ్రీ రామ నవమి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయంలో మంగళవారం శ్రీరామ నవమి ఉత్సవాలు కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో మంగళవారం యజ్ఞ హోమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ బుధవారం 12.30 లకు శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కళ్యాణంను వీక్షించి తీర్ధ ప్రసాదాలు తీసుకోవాల్సిందిగా కోరారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం ఉంటుందని అన్నారు. గురువారం పాత ఊరు అభయ ఆంజనేయస్వామి దేవాలయం నుండి రథోత్సవం, తేరు నిర్వహించబడుతుందని మండల పరిధిలోని భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## మహిళా సాధికారతే విశ్వకర్మ యోజన లక్ష్యం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మహిళా సాధికారతే ప్రధాని మోడి విశ్వకర్మ యోజన పథకం లక్ష్యమని ఇండియన్ బ్యాక్ అధికారి కన్నదాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులవృత్తులు ద్వారా మహిళలు అబివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రధాని మోడి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా మహిళలకు కుట్టుశిక్ష. 18రకాల కుల వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా శిక్షణ పొందిన వారికి లక్ష రూపాయల రుణాన్ని 5శాతం వడ్డీతో అందిస్తామన్నారు. కార్యక్రమంలో విశ్వకర్మ అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యామ్, రవి, యాదమ్మ, జూలూరు శంకర్‌లు పాల్గొన్నారు.

# ఎండలు, వడగాల్పుల పట్ల అప్రమత్తం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** ఎండలు, వడగాల్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత అన్నారు.మంగళవారం పట్టణంలో ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆమె పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూలీలకు అవగాహన కల్పించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ఉదయం 10 గంటల లోపు,సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్లాలని సూచించారు. ఎండలో పనిచేయడం వలన శరీరంలో చెమట ద్వారా డిహైడ్రేషన్ జరుగుతుందని తద్వారా వడదెబ్బ తగిలే అవకాశాలు అధికంగా ఉంటాయని చెమట పట్టక పోవడం , శరీర ఉష్ణోగ్రత పెరగడం, ఫిట్స్ రావడం,పాక్షికంగా అపస్మారక స్థితిలోకి వెళ్లడం వంటి వాటిని వడదెబ్బ లక్షణాలుగా గుర్తించాలన్నారు.ప్రజలు తరచుగా మంచినీళ్లు త్రాగడం, మజ్జిగ,నిమ్మరసం,కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులలో బయటకు వెళ్లితే తలకు టోపి,గొడుగు, తేలిక పాటి తెల్లని కాటన్ దస్తులు ధరించాలని సూచించారు. మండల వ్యాప్తంగా అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు ఉపాధిహామీ పనులు జరిగే చోట ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితులలో 108, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ నూర్జహన్‌భేగం, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీర్ల సమక్షంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** యాదగిరిగుట్టలోని ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి సమక్షంలో మోటకొండూరు మండలం మెడికుంటపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పన్నాల దశరథ రెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, పులుగం అంజిరెడ్డిల ఆద్యర్యంలో వంద మంది కాంగ్రెస్ పార్టీలో చెరారు. ఈ సందర్బంగా బీర్ల అయిలయ్య పార్టి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి నాయకులు పచ్చిమట్ల మదర్ గౌడ్, నెమ్మని సుబ్రహ్మణ్యం, సిరబోయిన మల్లేష్ యాదవ్, భాస్కరుని రాఘునాథ రాజు, ఈరసరపు యాదగిరి గౌడ్, వంగపల్లి మహేందర్, కొత్త పేట చంద్రయ్య, రంగు బలనరయ్య, కొత్తపల్లి నర్సయ్య , పన్నల ప్రతాప్ రెడ్డి, గట్టికొప్పుల స్వామి, పన్నల శంకర్ రెడ్డి, రామిడి మల్ల రెడ్డి, ఎలిమినేటి మల్ల రెడ్డి, పైల మైసి రెడ్డి, పన్నాల నర్సింహా రెడ్డి, నాగిరెడ్డి, రాంరెడ్డి, అయిలా రెడ్డి, జక్క రామ్ రెడ్డి, బొబ్బాలి బుచ్చి రెడ్డి, పులుగం బుచ్చి రెడ్డి కొత్తపేట మహేష్, కొత్త పేట విఠల్, అంజయ్య, పన్నల విఠల్ రెడ్డి, రామిడి సిద్ది నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**ప్రజాపక్షం/మర్రిగూడ :** ఎన్నికలలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని భువనగిరి పార్లమెంటు బిజెపి నియోజకవర్గ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చర్లగూడెం ప్రాజెక్టు రిజర్వాయర్ పనులను పర్యవేక్షించారు. భూ నిర్వాసితులతో మాట్లాడుతూ ఎన్నికలలో ప్రతి ఒక్కరికి 10 లక్షల రూపాయలు ఇప్పిస్తామని హైదరాబాద్ సరౌండింగ్ ఏరియాలో ఇంటి స్థలాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు హామీలు నెరవేర్చలేదని భూ నిర్వాసితులు తెలిపారు. అంతకుముందు శివన్నగూడ గ్రామములో ఇంటింటి ప్రచారం నిర్వహించి బిజెపి పార్టీ రైతులకు పేద ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను వివరించారు. రాబోయేది బిజెపి ప్రభుత్వమని బడుగు బలహీన వర్గాల అభ్యర్థిగా మీకు సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని మోడీ మరోసారి ప్రధాని అవుతారని ప్రజలకు వివరించారు. ఆయన వెంట జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, రాష్ట్ర నాయకులు యాస అమరేందర్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు పి రాజేంద్ర నాయక్, పిట్టల శ్రీనివాస్, రాజు గౌడ్, గ్యార గోపాల్, రాములు గౌడ్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుంది



**ప్రజాపక్షం/దేవరకొండ :** అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను నమ్మించి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందని, పాలన చేతగాని దద్దమ్మలు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని కేసీఆర్ వెంట్రుకల కూడా పీకలేరని మాజీ మంత్రి సూర్యాపేట ఎంఎల్ఏ గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణంలోని సాయి శివ గార్డెన్‌లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి హాజరైన జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీలో పది సంవత్సరాలు పంది కొక్కుల్లా మెక్కిన దొంగలే పార్టీని వదిలివెళ్లారని వెళ్లిన నాయకుల వెంట కార్యకర్తలేవరు వెళ్లలేదని దేవరకొండ మీటింగ్‌తోనే అర్థమైందని అన్నారు. ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగిస్తే రాష్ట్ర పరిస్థితి బాగుండదని తెలిసి కూడా వినకుండా కేంద్రానికి అప్పజేప్పినారని, కేసీఆర్ నల్గొండ సభ అనంతరం కేసీఆర్ దెబ్బకు మల్లి మాట మార్చిన కాంగ్రెస్ కేఆర్ఎంబికి ఇవ్వటం లేదని మాట మార్చారు. కాళేశ్వరం పోయిందన్నారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్, ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎంఎల్ఏలు కంచర్ల భూపాల్‌రెడ్డి, బూడిద బిక్షమయ్య, రాష్ట్ర నాయకులు రమేష్, కిషన్, బిల్యా, ఎంపిపి సునిత, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, టివిఎన్‌రెడ్డి దస్రు, వెంకట్‌రెడ్డి, సుభాష్, గోవింద్, ఆంజనేయులు, లింగారెడ్డి, వెంకటయ్య, ప్రశాంత్, గ్రామశాఖల అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాములను పరామర్శించిన గోదా శ్రీరాములు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సిపిఐ భువనగిరి మండల కార్యదర్శి ముదిగొండ రాములును మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములుతో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ఆధ్వర్యంలో పరామర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ ముదిగొండ రాములుకు పార్టీ అండదండలు ఉంటాయని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. సిపిఐ భువనగిరి మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు, భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, గ్రామ కార్యదర్శి చిక్క బిక్షపతి, నాయకులు రాసాల పెంటయ్య, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## స్వర్ణగిరి, ఎల్లమ్మ టెంపుల్ బైపాస్ వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** స్వర్ణగిరి, ఎల్లమ్మ టెంపుల్ బైపాస్ వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ తెలిపారు. మంగళవారం భువనగిరిలోని డిసిపి క్యాంపు కార్యాలయంలో భువనగిరి డిసిపి రాజేష్ చంద్ర అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీకెండ్‌లో 20 నుండి 30 వేల భక్తుల రాకపోకలు ఉన్నందున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ప్రమాదం కలగకుండా చూడాలని కోరారు. గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని జిల్లాలో అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని చెప్పారు. గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాత్ ఏర్పాటు చేశామని దోపిడి దొంగలను పట్టుకుని ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తాం అని డిసిపి తెలిపారు. ఈ సమావేశంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోటేశ్వరి, బిజెపి నాయకులు సురేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయం

**ప్రజాపక్షం/ రామన్నపేట :** కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ నకిరేకల్ నియోజవర్గ ఇన్‌చార్జి దూలం వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డిలు అన్నారు. మంగళవారం రామన్నపేటలో వారు మాట్లాడుతూ ఈనెల 17న నకిరేకల్‌లో జరిగే పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే మండల వ్యాప్తంగా 509 బూత కమిటీల ద్వారా 800 మంది కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గతంలో ఎంపీగా గెలిచిన బూర నర్సయ్యగౌడ్ ప్రజలకు ఎటువంటి సేవ చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణి, ఎంపీటీసీ మాడూరి జ్యోతి, నాయకులు గంగుల రాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, జెల్లా వెంకటేష్, కూనూరు సాయికుమార్, ఎండి.జమీరొద్దిన్, నర్సిరెడ్డి, పున్నా జగన్మోహన్, మేడి రవిచంద్ర, ఎండి.అక్రమ్, సాల్వేరు లింగం, పున్నా రమేష్, బండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని ఘడియగౌరారం గ్రామానికి చెందిన తంగళ్ళ రమేష్ ఇటీవల మృతి చెందారు. రమేష్ అకాల మరణం చెందడంతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఉజ్జిని నరేందర్ రావు మంగళవారం మృతుడి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రావు మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కంబాలపల్లి స్వాతి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తంగళ్ళ శివకృష్ణ, గుణమోని సైదులు, ఆదిరాల కృష్ణయ్య, గుణమోని జంగయ్య, ఎస్ కె రహీం తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందవద్దు

**ప్రజాపక్షం/చందంపేట** ; గత కొన్ని రోజులుగా చందంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీని ముందుండి గెలిపించుకున్నటువంటి కార్యకర్తలు, నాయకులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పదేళ్ల కాలం నుండి కష్టపడి ఎన్నో ఇబ్బందులు పడి పార్టీని నడిపించినటువంటి కార్యకర్తలు, నాయకులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ఆద్వర్యంలో ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరుగుతుందని అన్నారు. కొంత మంది నాయకులు వచ్చినంత మాత్రన దగ్గరుండి నడిపించిన నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని గ్రూప్ రాజకీయాలు చేస్తే సహించేది లేదని తెలిపారు. జరగబోయే ఎంపి ఎన్నికల్లో నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో భారీ మెజార్టీ తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని నియోజకవర్గంలో లక్ష మెజార్టీ రావాలని అన్నారు.

## పట్టపగలే చోరీలకు పాల్పడుతున్న దొంగ పట్టివేత



**ప్రజాపక్షం/భువన-గిరి రూరల్ :** పట్టపగలే ఇండ్లలో చోరీలకు పాల్పడుతున్న దొంగను స్థానికులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన భువనగిరి పరిధిలోని రాయగిరిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాయిగిరి గ్రామంలో మధ్యాహ్న సమయంలో బట్టు రాజు ఇంటికి వేసి ఉన్న తాళంను పగలగొట్టి ఐదు వేల నగదును దొంగిలించిన కేటుగాడు పక్కనే ఉన్న మరొక ఇంటి తాళం పగలగొడుతున్నాడు. దొంగను గమనించిన గ్రామనికి చెందిన బొజ్జ బిక్షపతి ద్వారా సమాచారం తెలుసుకున్న స్థానిక యువత, మహిళలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని దొంగకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పజెప్పారు. పట్టుకున్న దొంగ భువనగిరిలోని సంజీవనగర్ కాలనీకి చెందినట్లుగా గుర్తించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యువకుడు ఆత్మహత్య



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మానసికంగా బాధపడుతూ యువకుడు ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తపేట గ్రామం ఎర్రకాలువ తండాకు చెందిన తేజావత్ నరసింహా(35) గత సంవత్సరకాలం నుంచి భార్యతో సంసార విషయంలో గొడవలు అయి పెద్ద మనుషుల సమక్షంలో విడి కాగితాలు తీసుకోని విడిగా ఉంటున్నారు. తెజావత్ నరసింహాకు తన భార్య పిల్లలకు దూరంగా ఉంటున్నాడని, మానసికంగా బాధపడుతూ మంగళవారం ఉదయం మండలంలోని అవంతీపురం గ్రామ శివారులో గల బాలాజీనగర్ టౌన్‌షిప్‌లో ఒక చెట్టుకు తాడుతో ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తల్లి తేజావత్ లాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎన్నికల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/చండూరు :** లోక్‌సభ ఎన్నికల పట్ల అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల్లో ధన ప్రభావాన్ని, మద్యాన్ని నిరోధించాలని,ఎన్నికల ఆదర్శ ప్రవర్తన నియమావలి లోని అంశాలను పాటిస్తూ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అన్ని రకాల టీం సభ్యులు తమ నిధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చండూరు ఆర్డీవో, ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సుబ్రహ్మణ్యం అన్నారు. లోక్ సభ ఎన్నికలు 2024 లో భాగంగా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్ స్థాయిలో ని ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, విఎస్‌టి, వివిటి టీమ్ మరియు సెక్టోరియల్ అధికారుల శిక్షణ సమావేశం మంగళవారం చండూరు ఎంపిడిఓ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సుబ్రహ్మణ్యం హాజరై మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అన్ని రకాల టీం సభ్యులు తమ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడంలో ప్రతి ఒక్క టీం సభ్యుడు తన వంతు పాత్ర పోషించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు తహసీల్దార్ దశరథ, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అఫీసర్ దేవాసింగ్, చండూరు ఎంపిడిఓ అనురాధ,జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు టి.సోమయ్య ,ఎం.వెంకటేశ్వర్లు, ఎలక్షన్ డిటి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## 19న జహంగీర్ నామినేషన్ ర్యాలీని జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/గుండాల :** ఏప్రిల్ 19న భువనగిరి పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి ప్రజా నాయకుడు ఎండి. జహంగీర్ నామినేషన్ ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం గుండాల మండల కేంద్రంలో జరిగిన మండల కమిటి సమావేశంలో పోతరబోయిన సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జనం మెచ్చిన నాయకులు జహంగీర్ నామినేషన్ ర్యాలీకి ముఖ్య అతిథులుగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి. రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, అబ్బాస్‌తో పాటు రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు గుండు వెంకట్‌నర్సు, మండల కార్యదర్శి మద్దెపురం రాజు, ఖలీల్, బిక్షంలు పాల్గొన్నారు.

## సురేందర్ రెడ్డి కుటుంబానికి ఝూన్సీ రెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం /నిడమనూరు :** గత శనివారం మృతి చెందిన మార్వాక మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేరెడ్డి సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను వరంగల్ జిల్లా పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి కుమారులు వెంకటరెడ్డి మహేందర్ రెడ్డి, సుజయ్ కుమార్ రెడ్డిలను పరామర్శించారు. సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు మంగళవారం ఎంఎల్ఏ యశస్విని రెడ్డి , ఎంఎల్ఏ జయవీర్ రెడ్డి ,నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కూడా రావాల్సి ఉండగా చివరి నిమిషంలో వాయిదా పడినట్లు తెలిసింది. ఝూన్సీ రాజేందర్ రెడ్డి వెంట పాలకుర్తి నియోజకవర్గం చెందిన పలువురు ఎంపిటిసిలు జడ్పీటిసిలు, నిడమనూరు మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్, ఉన్నం చిన్న వీరయ్య, మార్వాక ఎంపిటిసి, సురుగురు చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## శ్రీరామనవమికి భజన మందిరం ముస్తాబు



**ప్రజాపక్షం/సూర్యాపేట :** నేడు(బుధవారం) జిల్లా కేంద్రంలో జరిగే శ్రీరామ నవమి వేడుకలకు జిల్లా కేంద్రంలోని భజన మందిరంతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీతా రాముల కళ్యాణం నిర్వహించేందుకు కళ్యాణ మండపాలు ముస్తాబయ్యాయి. బొడ్రాయి బజారులోని భజన మందిరంలో గత 72 సంవత్సరాలుగా శ్రీరామ నవమి వేడుకను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సీతారాముల కళ్యాణానికి సుమారు 15 మంది హాజరవుతారని, వారికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పిస్తున్నట్లు కమిటీ సభ్యులు చెప్పారు. భక్తులకు టెంటు, తాగునీటి వసతితో పాటు భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## జగిని దంత వైద్యశాల చలివేంద్రం

**ప్రజాపక్షం/నల్లగొండ :** వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం జగిని వారు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జగిని టైల్స్, జగిని డెంటల్ కేర్ సంస్థల ఆధ్వర్యంలో ఎస్పి ఆఫీస్,హెడ్ కోటర్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం జగిని వెంకన్న ప్రారంభించి మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాలలో జగిని సంస్థల, నిరంతరం ముందుండడం , వేసవిలో చలివేంద్రాల ఏర్పాటుతో పాటు , పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతూ పట్టణ ప్రజల మన్ననలు అందుకుంటునందుకు ఆనందంగా ఉందని అన్నారు. వేసవి కాలంలో రోడ్లపై వెళ్లే పాదచారులు, వాహనదారులతో పాటు వివిధ పనుల నిమిత్తం బస్ ప్రయాణికులకు, కార్గో కు వచ్చే ప్రజలకు చలివేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. రాబోయే రోజులలో ఎండలు మరింత పెరిగే పరిస్థితి ఉన్న క్రమంలో ప్రజలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్య పరిరక్షణ చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిని సంస్థల అధినేత జగిని వెంకన్న, డాక్టర్ జగిని ఆదిత్య, రవి, వెంకటేష్ ,బండారు వెంకన్న, బివి కొండల్, గిరి, మహేష్, జగిని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిట్టాలను కలిసిన క్యామ మల్లేష్



**ప్రజాపక్షం/భువనగిరి :** హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిట్ట బాలకృష్ణరెడ్డి చికిత్స పందుతున్నారు. మంగళవారం ఆయనను జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ కలిశారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న పార్టీలను ఓడించాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తూ ప్రజల్ని మోసం చేస్తూ కులాలు, మతాల మధ్య అల్లర్లు సృష్టిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థకు కొమ్ముకాస్తున్న పార్టీలను ఓడించాలని సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆలేరు మండలంలోని నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ భునగిరి పార్లమెంటు పరిధిలోని విద్యా, వైద్యం, సాగు త్రాగు కార్మిక, నిరుద్యోగ సమస్యలపై అనేక పోరాటాలు చేసి పోరాటాల ఊపిరిగా ముందుకు సాగిన వ్యక్తి జాంగిర్ అని అన్నారు. వారిని పార్లమెంట్ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూకంటి పౌలు, పిక్క గణేష్, బుగ్గ నవీన్, నల్లమాస తులసయ్య, సంగిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** శ్రీరామనవమి సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉత్సవ పోషకులు తుమ్మల నర్సి రెడ్డి సుజాత దంపతుల కుమారుడు కోడలు తుమ్మల మురళీధర్ రెడ్డి మానస, వారి కుమార్తె అల్లుడు ఏనుగు రమా రాజిరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని వేద మంత్రోచ్చారణల మధ్య వేద పండితులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, జన్నాయికోడే నగేష్, గజరాజు కాశీనాద్, నాగం లక్ష్మారెడ్డి, కట్టేకోల హన్మంతు గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్, గుండెగాని ఐలయ్య గౌడ్, సోలిపురం మల్లా రెడ్డి, ఏనుగు రాజి రెడ్డి, కిసరి బల్ రెడ్డి పొన్నగానీ జహంగీర్ గౌడ్, దొంతరబోయిన భాస్కర్, నోముల యాదగిరి సత్తి రెడ్డి, యలగందుల మల్లేశం గడ్డం హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ

**ప్రజాపక్షం/కోదాడ :** పుష్య నక్షత్రాన్ని పురస్కరించుకుని వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత స్వర్ణప్రాసన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మున్సిపాలిటి పరిధిలోని తమ్మరలో గల డాక్టర్ సురేష్ జకోటియా హస్పటల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా పెట్రో డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ స్వర్ణప్రసాన మందు పంపిణీ జరుగుతుందన్నార. ఈ మందు పిల్లలకు ఇవ్వడం వలన పిల్లల్లో రోగనిరోధక శక్తి, మానసిక వికాసం సమగ్రాభివృద్ధి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వందమంది పిల్లలకు స్వర్ణప్రసాన మందును ఉచితంగా అందచేశారు. ప్రతి పుష్య నక్షత్రం రోజున ఈ స్వర్ణ ప్రసాన మందును పిల్లలకు అందించే విధంగా తల్లిదండ్రులు ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు వంగవీటి భరత్‌చంద్ర, లక్ష్మి ప్రసన్న, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అనంతచక్రవర్తి, ఓరుగంటి నిఖిల్, బెలిదె భరత్,కందిబండ నిఖిల్,నాగరాజు,కట్ట భరత్‌కుమార్ పాల్గొన్నారు.

## విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నిరంతరం విధి నిర్వహణలో ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్న విద్యుత్ ఉద్యోగులు తమ విధులతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని ట్రాన్స్‌కో ఎస్ఈ చంద్రమోహన్ అన్నారు. విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు హైదరాబాద్ రోడ్డులోని విద్యుత్ సమావేశ కార్యాలయంలో యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు మంగళవారం నిర్వహించారు. ఈ క్యాంపును ఆయన ప్రారంభించి మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండల తీవ్రత వల్ల అనారోగ్యాలకు గురవుతున్నారని వాటి భారినపడకుండా ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులు, రిటైర్డ్ అయిన వారికి యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ నవీన్ అహ్మద్, ఆసుపత్రి వైద్యులు, తెలంగాణ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ 1104 యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. వెంకటయ్య, 327 యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, తదితరులు ఉన్నారు.